
# - పక్షిరాజు -

★



* రచన : "రాపాక" *

శాఖోపశాఖలతో విరాజిల్లుచుండిన ఒక వట వృక్షముపై కొన్ని పక్షులున్నవి. ఒక చిన్న కొమ్మకు 'పక్షిరాజు'ను పాలకునిగా నియమించుకొన్నవి. ఆ పక్షిరాజు గర్విష్ఠి. అధికార మదోన్మత్తుడు. అధికార పదవితో పాలించుచున్నది. దాని పూర్వపుణ్య విశేషాలచే ఆ కొమ్మపై ఒక కీరము, ఒక మైన, ఒక పికము, ఓ మయూరము, మరో వృద్ధకపోతమును గలవు. ఆ పక్షుల్ని పక్షిరాజు ప్రతీ రోజు తనకు వంగి సలాములు చేయమనుచుండెడిది. వృద్ధకపోతము తన నమస్కారములు దానికి ఆయుక్షీణమని తెల్పినది. అయినను స్థానమును గౌరవించవలెనని నిత్యము నమస్కరించుచుండెడిది. ఈ విధముగా కొన్ని దినములు గడచినవి.

ఆ పక్షిరాజుకే నిర్బంధములు లేవు. స్వేచ్ఛగా తిరుగుచు మిగిలిన పక్షులకు అత్యవసర స్థితి పేర కొన్ని ఆంక్షలు విధించినది.

ఎల్లప్పుడును కాలమొక్క తీరుగనుండదు గదా! దాని స్వైర విహారము, అధికారమదము దినదినము అవధులు దాటుచున్నది. ఆ కొమ్మనున్న ప్రతి పక్షి విందు భోజనము ఏర్పాటు చేయవలెనని శాసించినది. వరుస ప్రకారము అవి విందునేర్పాటు చేయుచుండగా ఒకరోజు కంసాలి పిట్ట వంతువొచ్చినది. పిట్టలో నున్నను ఆ పేరు అనర్థదాయకమే. అది 'వుండి చెడిచింది, వూడి చెడిచింది' అనే సామెతగా ఒక రోజు వున్నట్లుండి అకస్మాత్తుగా విందు ఏర్పాటుచేసింది.

'నేనసమర్థుడు, చేయలేనని అంతకుముందు వాపోవుచుండి నేడు అగస్మాత్తుగా చేయుటకు కారణము గుర్తించకపోగా దీనమైన కంసాలి పిట్ట దైన్యమునుచూచి కీరశారి కాపిక మయూరకపోతములు జాలిని విందు వలదనినవి. ఆరోజే వృక్ష పాలకుడైన గరుడుని మరణము. వటవృక్ష పక్షులన్నియు తమతమ శాఖలనుండి దిగి సంతాప సభను గావించి శ్రద్ధాంజలి ఘటించినవి.

కాని 'పక్షిరాజు' మాత్రము అధికార మదాంధతచే గరుడుని మరణము గుర్తించక పోగా తాను పక్షులకు రాజునని 'గండభేరుండము' తన నామధేయమని సాధుఖగములతో పల్కినది. ఖగములు మిన్నకున్నవి. గర్విష్ఠి 'గండభేరుండము' తాను దుర్బలుడనను మాటను మరచి, గరుడునికన్న తానే ఘనుడతనీ 'డ్యూటీ యీజ్ ఫస్ట్' అన్నది. వృద్ధకపోతము—'మహారాజా! మన డ్యూటీ యిప్పుడేమున్నది? అని అన్నది. పక్షిరాజు—'ఈ పత్రపుటములను మేయుట' అన్నది.

'తమరు చిగుళ్ళే మేయుచుండిరి. పత్రములు మాకు అందకున్నవన్నది కపోతరాజు.

'ఏమన్నావ్!' 'యూ మస్ట్ ఒబే మై ఆర్డర్' అన్నది. వెంటనే కోమల కలకల నాదములతో అలుకను తమతమ జాతి పక్షులకీ విషయము తెలుప సందేశములు పంపినవి. ఈ సంగతి గుర్తించిన కంసాలి పిట్ట తమ పక్షి రాజుకు తెల్పినది—ముందు మన విందు భోజనము కానీ, తరువాత వారి భోగట్టా చూద్దాం అంది. ఆ విందుకు ఆహ్వానమునైనా యియ్యక, అసమ్మతి వర్గీయులని విడిచి స్వపక్షులతో విందు పసందుగా భుజించింది. విపక్షులు కీరశారికా మయూర పికాదులు. స్వపక్షులు—వడ్రంగి, బొంతి కాకి, తీతువు, కవిపక్షి, నీటిబాతులతో విందు జరిగినది. పక్షి రాజు మంత్రి బొంతికాకి, బెల్ బాటం ఫేంట్, హిప్పీజుట్టు వేసుకొని వర్గభేదము సృష్టించింది. దాన్ని బలపరచింది అగసాలి పిట్ట, అందుకు సమ్మతించింది అంధక ఖగరాజు.

వెంటనే మీటింగు కాల్ఫర్ చేసిందా పక్షి రాజు. ఆ గోష్ఠిలో వృద్ధకపోతము—'ఓ పక్షిరాజా! నీ నియంతృత్వ, నిరంకుశత్వములు పనికిరావు సుమా! పతనమైపోతావు, కాల గతిలో అనేక నియంతలు మట్టిగొట్టుకు పోయారని చరిత్ర చెప్పుచున్నది! అంది. అంతేకాక క్రిందటికో గృధ్రము బిడాలమును నమ్మి నశించినది సుమా! అని తెల్పినది.

'యూ మస్ట్ ఒబె మై అర్డర్!' అంది పక్షి రాజు. ఇంగ్లీషు రాని కపోతము మౌనము వహించింది. కీర-శారికలు-రాజా! మమ్మల్ని మీరేల బహిష్కరించిరన్నవి. ఈ గోష్ఠి నిన్ననే జరిగిన మన వైనతేయుని అవాల మరణమునకు సంతాపనముగా ఎంత గౌరవ ప్రదముగా నుండెడిదో, కదా! అన్నవి. అప్పుడా అధికార గర్వపూరిత బధిరాంధకశవముగు పక్షిరాజు-నిన్నయినా, నేడయినా, రేపయినా ఒకటే తెలుగు కపోతమా! ఈనాడు తెలుగు అధికార భాష కనుక నువ్వు నేటి సభా కార్యక్రమాదుల గూర్చి వ్రాయాలి. ఓ పక్షిరాజా! నువ్వీనాడు కళ్ళు తెరిచావు! ఆ భాష ఏనాడో

ఆంధ్ర ప్రదేశంలో మా ఏజెంట్లు:—

1. కొప్పరవారి శోభనాచలం అండ్ సన్స్, "ఆంధ్రా హొసియరి కింగ్" 67, వస్త్రలత - విజయవాడ - (ఎ.పి.)
2. శ్రీ పి. వెంటయ్య, నెం. 75, మదినా బజార్, హైదరాబాదు (ఎ.పి.)
3. శ్రీ గ్రంధి చెంచయ్య అండ్ కంపెని. చిరాల. 523155 (ఎ.పి.)
4. శ్రీ రామకృష్ణ హొసియరి స్టోర్స్ టూబాకో బజార్. సికిందరాబాదు - (ఎ.పి.)

FOR MEN OF ACTION
Ramkumar
BANIANS




కేబిల్ : "రామ్‌మిల్స్"  ఫోన్ : 20234

BUY THE BEST
Toplene
BRIEF & VEST

రామ్ కుమార్ నిట్టింగ్ మిల్సు
తిరుపూరు - 638602.

అధికారానికి వచ్చింది. ఆరు మాసాలై మనమంతా యీ కొమ్మను నమ్ముకొనివున్నాం. ఇంతకుముందు ఎన్నో సభలు జరిగాయ్. నన్ను ఒక్కనాడైనా రాయమనక యీరోజు ప్రత్యేకంగా వ్రాయమనడానికి కారణమేమో? కారణము తెల్సియు తెలియనటుల నటించి రాసింది.

ఇప్పుడు మనము బహిష్కరింప బడ్డామని "విపత్తులు" వేరే కొమ్మక్రింద తలదాల్చుకొన్నాయి. ఒకనాడు బోయ వేటకొచ్చాడు. గర్భిష్ఠి పక్షి కళ్ళకెదురైంది. గురిచేశాడు. నేల కొరిగింది. వెన్వెంట పెనుతుపాను క్రమ్ముకుంది. ఝంఝామారుతాన్ని తెల్సుకున్న పక్షులు కోయగుడారాల్లో తల దాల్చుకున్నాయి.

పక్షిరాజు పాలనలోని దుష్టఖగాలు వటవృక్షంతోపాటు వరదలో కొట్టుకు పోయాయి.

## స్వీకారం

మాస్టర్ రవి (దేవరాజు రవి) కొన్ని సంవత్సరాలుగా కుష్టునిరోధక కార్యక్రమంలో పాల్గొని తన శక్తికొలది మానవసేవ చేస్తున్నారు. వీరు తీరిక సమయంలో రాసిన కథలు కొన్ని "కథాంజలి"లో ప్రచురింపబడింది.

1973 నుంచి 1974 వరకు తన కలం నుంచి వెలువడిన గేయాలను ఒక సంపుటిగా చేర్చి "ఇది హృదయం" పేరుతో పుస్త రూపంలో ప్రచురించారు. ప్రతి వెల రూ. 3-00 ప్రతులకు దేవరాజు రవి, చీపురపల్లి-532128 అని వ్రాసి తెప్పించుకోవచ్చు.




భక్తుడు :—(వేదాంతితో) స్వామీ భుక్తి మార్గం ఏదో సెలవిస్తారా?

వేదాంతి :—జీవాన్ని బ్రహ్మైక్యం పొందించడమే!

భక్తుడు :—విపులీకరించండి స్వామీ!

వేదాంతి :—పరమపదసోపానాన్ని అధిష్ఠించడమే!

భక్తుడు :—ఆ సోపానం ఎక్కడుందో సెలవిస్తారా?

వేదాంతి :—కైలాసంలో!

భక్తుడు :—కైలాసానికి త్రోవ?

వేదాంతి :—ప్రాణత్యాగం! బోధపడిందా!

భక్తుడు :—స్వామీ నే కోరేది భుక్తి మార్గం, ముక్తిమార్గం కాదు!

వేదాంతి :—దానికయితే మనమిద్దరం బయలుదేరుదాం పద.

—అడపా చిదానందం, గన్నవరం.

♦ ♦ ♦

మోటారుకారు యజమాని పోలీసుస్టేషనుకు వెళ్ళి "హల్లో సార్జెంట్" గారూ నాకారు తిరిగివచ్చిందా? యెవరో దొంగలను తరుమడానికి అడిగితే మీకు ఇచ్చాను కదా?

సార్జెంట్ :—తిరిగివచ్చిందికాని బ్రేకులు సరిగాలేని నేరానికి మీమీద కేసు బనాయించాను.

—కమలాకర్ ఫాండె, అముదాలవలస.